నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 14-11-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 .Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:90 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం-నేటికి అందం

త్వరితముగ పూర్తి చేయుచు
తరగని సంతసము నొసగు తమ్మిడికుంటన్
వరయుతుడగు రేవంతుడు
పరమేశుని దలచు కొనుచు ప్రారంభంచెన్

(పునరుద్ధరించ బడిన తమ్మిడి కుంటను తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.)

-రాధశ్రీ
సెల్:9494481210



చురక

భారత్ సమిమ్మిట్ తో
భయమెందుకు వాళ్లకు
విమర్శస్తే అక్కసుతో
విలువ ఉందా నోళ్లకు.
హైద్రాబాద్లో జరిరిపేందుకు
అనుమతిచ్చి కేంద్రం
సృష్టించుతూ అడ్డంకులు
చేస్తే ఎట్లా రంద్రం.

-వేల్పుల నారాయణ
9440433475



బేగంపేట విద్యార్థికు అరుదైన అవకాశం.. రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానం



రాయపోల్, నవంబర్ 13: మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జాతీయ స్థాయిలో సైన్స్ ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన సిద్దిపేట జిల్లా రాయపోల్ బేగంపేట విద్యార్థులకు అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 14న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో నిర్వహించే బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆహ్వానం అందింది.

జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లు, విజ్ఞాన ప్రదర్శనల్లో విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనలు, నూతన ఆవిష్కరణల ఫలితంగా ఈ అవకాశం దక్కిందని ప్రధానోపా ధ్యాయురాలు ప్రమిల తెలిపారు. రాష్ట్రపతిని కలుసుకుని రాష్ట్రపతి భవన్‌లో జరిగే వేడుకల్లో పాల్గొనడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు.

రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెరిగాయని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించి దేశానికి మంచి పేరు తేవాలన్నదే తనలక్ష్యమని అన్నారు.

రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. పాఠశాలలో నిర్వహించే సైన్స్ ప్రయోగాలు, తి ప్రాజెక్టులు కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచాయి. భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదిగి దేశ అభివృద్ధికి కృషి చేయాలనేది తన కల అని వెల్లడించారు.

ఘోర రోడ్డుప్రమాదం.. 10మంది విద్యార్థులు మృతి

అస్సాం,నవంబర్ 13: ఘోర రోడ్డుప్రమాదంలో 10మంది విద్యార్థులకు పైగా మృతిచెందిన విషాద ఘటన అస్సాంలో చోటుచేసుకుంది. ట్రక్కు కాలేజీ వ్యాన్ ను ఢీకొన్న ప్రమాదం అస్సాంలో జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో కాలేజీ వ్యాన్ లో 35మంది విద్యార్థులున్నారు.

ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కారేపల్లిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం

-ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం, నవంబర్ 13: కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత కారేపల్లి జిన్నింగ్ మిల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేసే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డీఎల్పీఓ రాంబాబు, తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బానోత్ పద్మ, ఐసీడీఎస్ సీడీపీఓ కే.ఉమా, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల, బానోతు రామ్మూర్తి, తోటకూరి రాంబాబు, విష్ణువర్ధన్ రెడ్డి, బానోతు దేవలా నాయక్, అడ్డగోడ ఐలయ్య, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ముప్పుపై తెలంగాణ సర్కార్ అలర్ట్.. కేంద్ర ఆర్థిక సాయం కోరనున్న ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్ 13: ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించింది. ఈరోజు(శుక్రవారం) సచివాలయంలో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాల పరిస్థితిపై అధికారులతో సమీక్షించి కీలక ఆదేశాలను జారీ చేశారు. తెలంగాణలో ఎల్‌నినో పరిస్థితులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ఆర్థిక సాయం కోరుతామని తెలిపారు. భూగర్భ జలమట్టాలపై నిరంతర పర్యవేక్షణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

జలమట్టాలు తగ్గుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని.. వర్షపు నీటి సంరక్షణకు తక్షణ, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. జల సంరక్షణ చర్యలపై అధికారుల నుంచి పలు సూచనలను మంత్రి సేకరించారు. మరోవైపు హైదరాబాద్‌లో నీటి సంక్షోభం ముంచుకొస్తోంది. మరో 40 నుంచి 45 వరకే నగరానికి మంజీరా, సింగూరు జలాల సరఫరా జరగనుంది. ఈ జలాలు నిలిచిపోతే వంద ఎంజీడీల నీటి సరఫరా బంద్ కానుంది. దీంతో నీటి కొరతను బర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై వాటర్ బోర్డు ఫోకస్ పెట్టింది.

హైదరాబాద్ నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ భగవత్



హైదరాబాద్, నవంబర్ 13: నగర నూతన పోలీసు కమిషనర్(సీపీ)గా మహేష్ భగవత్ బాధ్యతలు చేపట్టారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయన ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నగరంలోని శాంతి భద్రతల అంశంపై మాట్లాడారు. 'హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాలకు మేము ప్రాధాన్యమిస్తాం. మరోవైపు ల్యాండ్ వాల్యూ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్‌లో అనుభవం ఉన్న అధికారులు ఎందరో ఉన్నారు. మేమందరం కలిసి టీమ్‌గా పని చేస్తాం. తరచూ నేరాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పీడీ యాక్ట్‌లు పెడతాం. పాత నేరస్థులపై నిఘా పెట్టడమే కాకుండా నేరాలు చేసిన వారికి శిక్ష పడేలా చూస్తాం' అని సీపీ మహేష్ భగవత్ భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన గతంలో సీపీగా పనిచేసిన సీవీ ఆనంద్, సజ్జనార్‌లను అభినందించారు. వారు ప్రారంభించిన కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. అలాగే ప్రజల కోసం మరికొన్ని సేవలు తీసుకొస్తామని తెలిపారు. 'డయల్ 112 రెస్పాన్స్ మరింత మెరుగుపరిచేలా పని చేస్తాం. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ముఠాలపై నిఘా పెడతాం. సాయంత్ర వేళల్లో నేరాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి సారిస్తాం. సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో కూర్చోవడం కాకుండా సాయంత్రం రోడ్‌పై డ్యూటీ చేసేలా చూస్తాం. పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు బుక్ చేస్తాం. శాఖాపరమైన చర్యలూ తీసుకుంటాం. కమిషనరేట్ పరిధిలో సిబ్బంది కొరత ఉంది. దాన్ని అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తాం' అని ఆయన పేర్కొన్నారు.

అల్లవాడ గేట్ సమీపంలో ఆర్మీ వ్యాన్ బోల్తా..ఎనిమిది మంది జవాన్లకు తీవ్రగాయాలు



చేవెళ్ల , నవంబర్ 13: ఆర్మీ వ్యాన్ బోల్తాపడిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

చేవెళ్ల మండల పరిధి అల్లవాడ గ్రామ గేట్ సమీపంలో ఆర్మీ వ్యాన్ బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న జవాన్లకు తీవ్ర గాయాలైనట్లు అందులో ఎనిమిది మంది జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.చికిత్స నిమిత్తం గోల్కొండ దవాఖానకు తరలించినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సింది. ఎదురుగా వస్తున్న మరో కారును తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. డ్రైవింగ్ ట్రైనింగ్ లో ఉన్న హవల్దార్ అవిందర్ తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు.ప్రస్తుతానికి అందరి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

వేయిస్తంభాల గుడిలో నాగులచవితి సుబ్రహ్మణేశ్వరస్వామికి పూజలు

హన్మకొండ, నవంబర్ 13: (నేటినిజం ప్రతినిధి), చారిత్రక రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో కార్తీకశుద్ధ చవితి నాగుల చవితి ని పురస్కరించుకొని ఉదయం ఉత్తిష్ట గణపతికి నవరసాభిషేకం రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం సామూహిక రుద్రాభిషేకాలు నిర్వర్తించారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆలనాట్యమండపంలో ప్రతిష్టించి శోడశోపచార పూజలు అనంతరం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెరలతో పంచామృతాభిషేకం నిర్వహించారు.వేలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి సన్నిధిలో నాగేంద్రస్వామి సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించడం, పుట్టలలో పాలుపోసి పూజలు చేశారు. వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ, వేద పండితులు మణికంఠశర్మ, అర్చకులు దత్త కుమార్ శర్మ, పణవ్ , శ్రవణ్ , కాశీ లింగాచారి, వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది మధుకర్ , రామకృష్ణ, రజిత సేవలందించారు.

నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు.. రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



న్యూ ఢిల్లీ, నవంబర్ 13: ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తున్నారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ(శుక్రవారం)ఇన్‌స్టాగ్రామ్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ మీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు తన ఫోన్‌ను పైకి ఎత్తి చూపిస్తూ.. ట్యాపింగ్ జరిగినట్లు తన దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయన్నారు. ఆ విషయం ప్రధానికి కూడా బాగా తెలుసని వ్యాఖ్యానించారు.ఇదే వేదికగా ప్రధాని మోదీ బహిరంగ చర్చ జరపాలని రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ముఖాముఖి చర్చ జరిగితే ఎవరు దేశద్రోహి, విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరూ ఉన్నారో అర్థమవుతుందని రాహుల్ పేర్కొన్నారు. కాగా, గతంలో కూడా పెగాసస్ స్పైవేర్ ద్వారా తనతో పాటు పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్లను కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలు ట్యాపింగ్ చేస్తున్నా యని ఆయన ఆరోపించిన విషయం తెలిసిందే. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ వాదనలను తీవ్రంగా ఖండించింది. ఇదే అంశాన్ని శుక్రవారం రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. ఏదేమైనప్పటికీ, రాహుల్ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో లోయలో పడిన వాహనం.. 11 మంది మృతి

న్యూ ఢిల్లీ, నవంబర్ 13: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్‌గిట్-బాల్టిస్తాన్ ప్రాంతంలో ఓ వాహనం లోయలో పడింది. పర్వత ప్రాంతాల్లోని రోడ్డు మీద నుంచి ఆ వాహనం జారి లోయలో పడడంతో సుమారు 11 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. గురువారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు అధికారులు చెప్పారు. డ్రైవర్ అదుపు తప్పడంతో ప్రమాదం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఉదయం కూడా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 11 మృతదేహాలతో పాటు గాయపడ్డ ప్రయాణికులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పట్ల స్థానిక మంత్రి అంజద్ హుస్సేన్ సంతాపం తెలిపారు. గాయపడ్డవారికి ఉత్తమ వైద్యం అందించాలని ఆదేశించారు. ఆక్రమిత్ కశ్మీర్ రోడ్డు రవాణా వ్యవస్థ మరీ దుర్భరంగా ఉంది. చట్టాల అమలు సరిగా ఉండదు, డ్రైవింగ్ పద్ధతులు కూడా అదుపులో ఉండవు. గత వారం తూర్పు పాకిస్థాన్‌లో బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 11 మంది మృతిచెందగా, 33 మంది గాయపడ్డారు.

తీన్మార్ మల్లన్న వాహనాన్ని ఢీకొట్టిన లారీ.. నలుగురికి గాయాలు, దంపతుల పరిస్థితి విషమం


యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామం వద్ద తీన్మార్ మల్లన్న పాదయాత్రలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మోత్కూరు నుంచి అనాజిపురం మీదుగా తిరుమలగిరి వైపు పాదయాత్ర సాగుతున్న క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన (టీఎస్ 30 టి 7596) చౌటుప్పల్ మండలం జై కేసారానికి చెం దిన లారీ మల్లన్న కాన్వాయ్‌లోని ఫార్చునర్ కారు (టీఎస్ 30 ఎల్ 444)ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టడంతో రెండు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో (టీఎస్ 04 8919) నంబర్ గల కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. వారిలో తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందనతో పాటు రెండేళ్ల కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్‌లో నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్ కు తరలించారు. కారు డ్రైవర్ సురేష్‌కు కూడా గాయాలు కావడంతో మరో వాహనంలో దవాఖానకు తరలించారు. అలాగే తీన్మార్ మల్లన్నకు చెందిన ఫార్చునర్ కారులో ఉన్న మరో ఇద్దరు కూడా గాయపడినట్లు తెలిసింది.లారీ ఢీకొట్టిన తీవ్రతకు మల్లన్నకు చెందిన ఫార్చునర్ కారు పూర్తిగా ధ్వంసమైంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో తీన్మార్ మల్లన్న కారులో కాకుండా కాలినడకన పాదయాత్రలో ముందుకు సాగుతుండటంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

ఆహ్వానం

అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ మరియు
విశ్వసాహితి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో



ప్రముఖ రచయిత్రి యస్. విజయలక్ష్మి రచించిన
"ఓ ప్రేమ కథ" నవల "ప్రసన్నకు అక్షరాంజలి"
కవితా సంపుటుల ఆవిష్కరణ సభ మరియు
కవిసమ్మేళన కార్యక్రమం



తేదీ : 16-11-2026, సాయంత్రం : 5.00 గం.లకు
వేదిక : అశోక్ నగర్ వెల్ఫేర్ సొసైటీ హాల్, అశోక్‌నగర్, హైదరాబాద్

సభాకార్యక్రమం

సభాధ్యక్షులు : ఆచార్య డా॥ కడారి సత్యమూర్తి గారు, అధ్యక్షులు, ఏ.బి.బి.ఎస్. తెలంగాణ

ముఖ్య అతిథి : ప్రముఖ రచయిత్రి లలిత సంగీత గాయని శ్రీమతి హైమవతి భీమన్న గారు, అధ్యక్షులు, మహాకవి భోయ భీమన్న కళాపీఠం

విశిష్ట అతిథులు : శ్రీ బైస దేవదాసు గారు, సంపాదకులు "నేటినిజం" దినపత్రిక; ఆచార్య త్రిమూర్తుల గౌరి శంకర్ గారు, పూర్వ రిజిస్ట్రారు, తెలుగు విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథులు : డా॥ పులిపర్తి కృష్ణమూర్తి గారు, అధ్యక్షులు, విశ్వసాహితీ తెలంగాణ; శ్రీ పొత్తూరి సుబ్బారావు గారు, సంపాదకులు, "సాహితీకిరణం" మాస పత్రిక

పుస్తక సమీక్ష : శ్రీమతి గోళ్ళమూడి పద్మావతి గారు, ప్రధాన కార్యదర్శి, విశ్వసాహితి తెలంగాణ

సభాసమన్వయం : ఎన్వీ. రఘువీర్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి, ఏ.బి.బి.ఎస్. తెలంగాణ

ప్రముఖ కవులచే కవి సమ్మేళనం
అందరూ ఆహ్వానితులే

నిర్వహణ :
అఖిలభారతీయ భాషా సాహిత్య సమ్మేళన్
విశ్వసాహితీ సంస్థలు, హైదరాబాద్

బాల భారతాన్ని వేధిస్తున్న తీవ్రమైన సమస్యలు

(14 నవంబర్ "బాలల దినోత్సవం" సందర్భంగా)

భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, న్యాయవాది, రచయిత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం వేదికగా ప్రతి ఏట దేశవ్యాప్తంగా 1957 నుంచి ''బాలల దినోత్సవం లేదా బాల దివస్'' నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతిపిత గాంధీని అన్నగా భావించడంతో జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ముద్దుగా "చాచా నెహ్రూ" అని పిలుచుకునే వారని మనకు తెలుసు. బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్బంధ ఉచిత విద్యను కల్పించి, బాలల హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలిగారు. 1855లో బాలల ఫిలిమ్ సొసైటీని స్థాపించి పిల్లల ఇతివృత్తంగా సినిమాలు రావాలని కోరుకున్న ఘనుడు మన నెహ్రూ.

జాతీయ బాలల దినోత్సవం:

బాలల సమ్మిళిత అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వర్గాల పిల్లల సమగ్రాభివృద్ధిని కోరుకొని ఆ దిశగా అడుగులు వేశారు. బాలల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏట 20 నవంబర్ రోజున "ప్రపంచ బాలల దినం", 01 జూన్ రోజున "అంతర్జాతీయ బాలల దినం" నిర్వహించడం పరిపాటి అవుతున్నది. నెహ్రూ మరణానంతరం భారత పార్లమెంట్ తీసుకున్న తీర్మానం ప్రకారం 14 నవంబర్ రోజున "జాతీయ బాలల దినం (నేషనల్ చిల్డ్రన్స్ డే)" జరుపుకోవడం ప్రారంభమైనది. చాచా నెహ్రూ 14 నవంబర్ 1889న జన్మించారనే విషయం మనకు తెలుసు. 2026 భారత బాలల దినోత్సవం ఇతివృత్తంగా "నా రోజు, నా మనసు, నా భవిష్యత్తు (మై డే, మై రైట్స్, మై ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

బాలభారతాన్ని వేధిస్తున్న సమస్యలు:

నేటి భరతమాత బిడ్డలు, రేపటి ఉజ్వల భవిత కలిగిన అన్ని వర్గాల భారత బాలలకు ఉచిత విద్య, వైద్యం, హక్కుల పరిరక్షణ, కనీస అవసరాల కల్పన, పారిశుద్ధ్యం జరిగినప్పుడే రేపటి భారతం అభివృద్ధి దిశగా ఎదుగుతుంది. స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరం అవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. బాల్యం స్మార్ట్, సోషల్ మీడియా తెరలకు అతుక్కుపోయి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. మాదక ద్రవ్యాల మత్తు గ్రామాలకు కూడా వ్యాపిస్తూ బాలలను వశపరుచుకుంచున్నది. అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన ఉచిత విద్య కలగానే మిగిలి పోయింది. వీధి బాలలు నేటి డిజిటల్ భారతాన్ని వెక్కిరిస్తున్నారు. బలవంతపు భిక్షాటన మన కళ్ల ముందు జడలు విప్పుతోంది. బాలికలను అక్రమ రవాణా చేసి బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎండమావులే అవుతున్నాయి. ప్రమాదకరమైన పరిశ్రమల్లో చిన్నారుల భవిష్యత్తు మసి మసిబొగ్గు అవుతున్నది.

నేటి బాలల నిర్లక్ష్యం రేపటి భారతానికే పెనుశాపం:

నేటి ప్రతి చిన్నారి రేపటి ఓ అద్భుత నిధి. భావిభారత బాలల పెంపకం, విద్య, పోషకాహారం, బాలల హక్కులు, ఆరోగ్యం లాంటి పలు సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నేటి బాలల దినోత్సవ వేదికలు వినియోగించబడాలి. రేపటి భారత చరిత్రను ప్రభావితం చేయగల నేటి చిన్నారుల నిర్లక్ష్యం దేశానికే పెను శాపంగా మారుతుందని కోలుసుకోవాలి. బాలల దినోత్సవ వేదికగా పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా జరిగుతోంది. విద్యాలయాల్లో పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, ర్యాలీలు, వ్యాసరచన, ప్రసంగాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారుల భవిష్యత్తుకు పెద్దలు కంకనబద్దులు కావడం జరగాలి. బాల్యం ఓ అద్వితీయ భాగ్యం. బాల్య దశలో పిల్లల్ని స్వేచ్ఛగా కలలు కనినిద్దాం, వాటి సాకారానికి దోహదపడదాం. తోటలో మొక్కలు మన భారతావనిలో బాలలు. వారిని సుగంధానికి పువ్వులుగా వికసించడానికి కావలసిన పెట్టుబడిని పెట్టడం మన పౌరసమాజ కనీస బాధ్యత. రేపటి భారతానికి వారే అమూల్య వనరులు, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వగల పౌరులు. నేటి బాలల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం అందరూ కలిసి పిల్లల తలరాతను మార్చి భరతమాత సంతోషానికి కారణం అవుదాం, పిల్లల్ని పువ్వుల్లో పెట్టి పెంచుకుందాం, వారి స్వచ్ఛమైన చిరునవ్వుకు కారణం అవుదాం. చిన్నారుల భవితకు భరోసానిద్దాం.



-మధుపాళీ
9949700037

జన్‌జాతీయ గౌరవ్ పఖ్‌వాడా - 2026.. గిరిజన వారసత్వాన్ని గౌరవించడానికి, సమాజాలకు సాధికారతను కల్పించడానికి, సంక్షేమ పథకాలను చివరి లబ్ధిదారు వరకు చేర్చే దేశవ్యాప్త కార్యక్రమం

నల్గొండ, నవంబర్ 13:జన్ జాతీయ గౌరవ్ పఖ్‌వాడా'ను (గిరిజనుల గౌరవ పక్షోత్సవం) 2026 నవంబర్ 1 నుంచి పది హేను రోజుల పాటు గిరిజన వ్యవ హారాల మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15న ఈ ఉత్సవ ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ పక్షోత్సవం ఒక స్మృతి ఉత్సవాని కన్నా మించిన విశిష్ట, ప్రచార కార్యక్రమం. మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, వాటి ప్రయోజనాలను చివరి స్థాయి లోని గిరిజన కుటుంబాలకు అందేటట్లు చూడడంతో పాటు ప్రభుత్వ పథకాలు, హక్కులపై గిరిజనులు, విద్యార్థులు, పౌరుల కు అవగాహనను ఏర్పరచడంపై జన్ జాతీయ పఖ్‌వాడా సందర్భ ంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతిని స్మరించు కోవడానికి ఏటా నవంబర్ 15ను 'జన్‌జాతీయ గౌరవ్ దివస్' గా జరపాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించింది. ఆ రోజున.. భార తదేశ స్వాతంత్ర్య సమరానికి తోడ్పాటును అందించిన గిరిజన వీరులను, దేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక జీవనంలో గిరిజన సమాజాల చెక్కుచెదరని స్థానాన్ని గౌరవించుకోవడానికి ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు. జన్‌జా తీయ గౌరవ్ దివస్ ఒక దేశవ్యాప్త ఉద్యమంగా మారింది. ఇది భార తదేశంలో గిరిజనుల సాంస్కృతిక వైవిధ్యాన్ని, ప్రతికూల పరిస్థితు లను దీటుగా ఎదుర్కొని నిలచే స్వభావాన్ని పండుగ చేసుకోవ డంతో పాటు పీఎమ్- జేఏఎన్ ఎమ్ఏఎన్ (పీఎమ్-జన్‌మన్), ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటి పరివర్తన ప్రధాన కార్యక్రమాల అమలును వేగవంతం చేస్తోంది. గత అయిదు సంవత్సరాల్లో చూస్తే, 021లో రాంచీలో, 2022, 2023సంవత్సరాల్లో ఖూంటీలో, 2024లో జమ్ముయిలో, 2025 లో దీదీపారాలో జన్‌జాతీయ గౌరవ్ దివస్ ని నిర్వహించారు.

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని దృష్టిలో పెట్టుకొని 2024-25 సంవత్స రాన్ని 'జన్ జాతీయ గౌరవ్ వర్ష్'గా పాటించారు. 28 కన్నా ఎక్కువ జాతీయ స్థాయి కార్యక్ర మాలను, 2 లక్షలకుపైగా కార్య కలాపాలను ఏర్పాటు చేశారు. వీటిలో 3 కోట్ల కన్నా ఎక్కువ మంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భాగం పంచుకున్న గిరిజన సమాజాల భూమికను, వారి జ్ఞానాన్ని, కళలను, ప్రకృతి తో వారికి ఉన్న సద్భావనను గుర్తించడానికి జన్‌జాతీయ గౌరవ్ దివస్ ఒక ప్రతీకగా నిలుస్తోంది.

ఈ సంవత్సరంలో జేజేజీడీ ఉత్సవాల సందర్భంగా పక్షం రోజుల పాటు అనేక జాతీయ కార్యక్రమాల్ని మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

ప్రతిపాదిత కార్యక్రమాల వివరాలు:-

నేడు, అంటే నవంబర్ 12న, దాదాపు 200 మంది ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల (ఈఎమ్ఆర్ఎస్)కు చెందిన విద్యార్థులు రాష్ట్రపతి భవన్‌లో గౌరవనీయ రాష్ట్రపతితో సమా వేశమవుతారు.

నేడు, రేపు.. అంటే నవంబర్ 12, 13 తేదీల్లో జాతీయ గిరిజన సాహిత్య ఉత్సవాన్ని న్యూఢిల్లీలోని హ్యాబిటాట్ సెంటర్లో నిర్వహిం చనున్నారు. దీనిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన రచయితలు పాల్గొంటా రు. "ట్రైబల్ లివింగ్ హెరిటేజ్ అండ్ నేషనల్ ట్రైబల్ లాంగ్వేజ్ రిపాజిటరీలో ఆది వాణిని బలో పే తం చేయడం" అంశంపై జాతీయ కార్యశాల (వర్క్‌షాప్)ను ఐఐటీ, ఢిల్లీలో నిర్వహిస్తారు.

నవంబర్ 14న రాణి దుర్గా వతి ఆదివాసీ మహిళా సమ్మేళ నం ఏర్పాటైంది. ఈ సమ్మేళన ంలో 30 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 500 మంది గిరిజన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సమావేశవ ంవుతారు. వారు మార్కెట్ లభ్యతను మెరుగు పరచడం, మహిళల నాయక త్వంలోని ఔత్సాహిక వాణిజ్య సంస్థలను ప్రోత్సహించడంపై చర్చిస్తారు.

అక్టోబర్ 15 నుంచి నవం బర్ 15 వరకు 'స్వాస్థ్య-పోషణ్ సేవా సంగమ్' కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యనంరక్షణ, పోషణ, ప్రభుత్వ పథకాలపై శిబిరాలను పీఎమ్-జన్‌మన్ మల్టీపర్పస్ సెంటర్లలో నిర్వహి స్తూ వస్తున్నారు. దీనిలో పర్టిక్యు లర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్.. (పీవీటీజీస్)కు ప్రాధాన్యాన్ని ఇస్తున్నారు.

నవంబర్ 1, 2 వ తేదీలలో గిరిజన చికిత్సకులకు సామర్థ్య లను పెంచే ఉద్దేశంతో ఒక సమ్మేళనాన్ని నిర్వహించారు. 9 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కు చెందిన సుమారు 1,500 మంది సాంప్రదాయిక చికిత్సకు లకు శిక్షణను అందించారు. లక్ష మంది చికిత్సకులకు శిక్షణను ఇచ్చి, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

'ధర్తీ ఆబా జన్‌భాగీదారీ అభియాన్'లో భాగంగా 'ఆది సేవా సమయ్', 'ఆది సేవా దిన్' కార్యక్రమాల ద్వారా గిరిజన గ్రామాలలో ప్రజల భాగ స్వా మ్యాన్ని పెంపొంది ంపచేయ నున్నారు. దీనికి అదనంగా సుమారు 76,963 గ్రామాలలో పనిచేస్తున్న దాదాపు 1.54 లక్షల మంది 'ఆది కర్మయోగి' స్వచ్ఛంద సేవకులకు రాష్ట్ర పరిపాలనా శిక్షణ సంస్థల ద్వారా శిక్షణను ఇస్తున్నారు.

ఉపకార వేతనాలను అంద ుకోవడానికి 73 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నారు. వాటిలో విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తులను దాఖలు చేయడంలోను, 'ఆధార్' ను లింక్ చేసే ప్రక్రియలోను మార్గదర్శనం చేస్తున్నారు. 200 నుంచి 300 ఔషధీయ మొక్కల జాతుల సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఒక కార్యక్రమాన్ని ఒడిశాలోని కోరాపుట్‌లో సీఏసీఐ ఆర్-ఎన్‌బీఆర్ఐ సహకారంతో మొదలుపెట్టనున్నారు.

దీనికి అదనంగా జన్‌జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా, వివిధ రాష్ట్రాలలో గిరిజన సమాజాల కోసం 300 కన్నా ఎక్కువ అభివృద్ధి ప్రాజెక్టులను ఆరంభించనున్నారు. వాటిలో 228 ప్రాజెక్టులకు ప్రారం భోత్సవంతో పాటు, 74 ప్రాజ ెక్టులకు శంకుస్థాపన కూడా చేపడ తారు.

ఈ ప్రాజెక్టుల్లో.. అరుణా చల్ ప్రదేశ్ లోని ఇటానగర్‌లో గిరిజన పరిశోధన సంస్థ నూతన భవనంతో పాటు, మిజోరంలోని కేల్సియాలో గిరిజన స్వాతంత్ర్య యోధురాలు రోపుయిలియానీ మ్యూజియానికి సంబంధించిన కార్యక్రమం కూడా ఉంది.

రెండు జాతీయ డిజిటల్ కార్యక్రమాలను కూడా ప్రారం భిస్తారు. ఐసీఎమ్ఆర్ సహకారంతో 'జన్-హెచ్ఐటీ' (జన్‌జాతీయ హెల్త్ ఇంటెలిజెన్స్ అండ్ టెక్నాలజీ) వెబ్‌సైట్‌ను రూపొందించారు. ఇది గిరిజన సమాజాల ఆరోగ్య సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చే భారతదేశ తొలి డిజిటల్ వేదిక. 20 రాష్ట్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఇది అంద ుబాటు లోకి తీసుకువస్తుంది. జాతీయ ఎఫ్ఆర్ఏ డిజిటల్ వేదిక.. అటవీ హక్కుల చట్టం-2006లో భాగంగా అటవీ హక్కుల క్లెయిములకు సంబంధించిన పూర్తి ప్రక్రియను ఒకే వ్యవస్థలో చేరుస్తుంది. దీనిలో గ్రామసభలో దరఖాస్తును దాఖలు చేయడం మొదలు, డిజిటల్ రూపంలో సంతకాలు పెట్టిన హక్కుల ప్రమాణపత్రాలను జారీ చేయడం వరకూ.. అన్ని దశలను చేర్చుతారు.

దీనికి తోడు.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ గిరిజన పరిశోధన సంస్థల ద్వారా పక్షోత్సవాన్ని పాటిస్తున్నాయి. దీనిలో భాగంగా 19 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో 160కి పైగా కార్యకలాపాలను నిర్వహిం చాలని సంకల్పించారు. వీటిలో ఒక లక్ష మందికి పైగా పాల్గొం టారని భావిస్తున్నారు. ఈ కార్యకలాపాల్లో.. సాంస్కృతిక ఉ త్సవాలు, ప్రదర్శనలు, శ్రద్ధాం జలి కార్యక్రమాల మొదలు పాఠశాలలు, ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలలు (ఈఎమ్ ఆర్ఎస్), వసతిగృహాల్లో పోటీల నిర్వహణ, సంక్షేమ, ఉపాధి కల్పన శిబిరాల నిర్వహణ వంటివి ఉన్నాయి. ఈ కార్యక్ర మాల లో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యా ప్త గిరిజన సంబరం, గోవాలో ఆదివాసీ కళా, ఖేల్ సమాగమ్, ఒడిశాలో భగవాన్ బిర్సా ముండా మండపం, షిల్లాంగ్‌లో గిరిజన సంగీతోత్సవం, గుజరాత్‌లో అహ్మదాబ్ హాట్‌లో గిరిజన కళ, హస్తకళా మహోత్సవం ముఖ్య ఆకర్షణలుగా ఉన్నాయి. రాష్ట్ర లలో ఆధార్, స్కాలర్‌షిప్ శిబిరాలను, సికిల్ సెల్ పరీక్షా శిబిరాలను, పీవీటీజీస్‌కు ఆయు ష్మాన్ కార్డు మంజూరుకు ఉ ద్దేశించిన శిబిరాలను, అటవీ హక్కుల విషయంలో చట్టం పట్ల అవగాహనను కలిగించే శిబిరా లను ఏర్పాటు చేస్తారు.

ప్రజలు తమ ప్రాంతంలో ఏర్పాటైన కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం మొదలు, 'మైగవ్' వెబ్‌సైట్లో జేజేజీడీ క్విజ్‌లో పాల్గొనడం, ప్రతిజ్ఞ చేయడం, గిరిజన చేతివృత్తుల కళాకారుల్ని ప్రోత్సహించడం, తో పాటు చఏఏఉఆ2026లో తమ కథ లను ప్రస్తావించడం ద్వారా ఈ ఉత్సవంలో భాగస్తులు కావాలని మంత్రిత్వ శాఖ ఆహ్వానిస్తోంది.

108, 102 అంబులెన్స్‌లను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్

-వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, రికార్డుల పరిశీలన

ఆదిలాబాద్, నవంబర్ 12: మండల కేంద్రంలోని 108, 102 అంబులెన్స్ వాహనాలను గురువారం జిల్లా మేనేజర్ కొండలరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ వాహనాల స్థితిగ తులు, నిర్వహణ, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల్లోని వైద్య పరికరాల పనితీరుపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన సమీప ఆసుపత్రులకు తరలించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉ ంచడంతో పాటు వైద్య పరికరాలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్లు మహేందర్, శ్రీనివాస్, ఈఎంటీలు నరసయ్య, జనార్దన్, కిషన్, 102 కెప్టెన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ

ఆదిలాబాద్, నవంబర్ 12: చర్చిలలో భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూర్ మండలంలోని ఉట్నూర్, బీర్సాయిపేట్, షాంపూర్‌లోని సీఏసీఐ చర్చిల పాస్టర్లు గురువా రం పుత్తూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం నమర్పి ంచారు.

చర్చిలకు అవసరమైన షెడ్లు, బోరు బావులు, ప్రహరీ గోడలు, బాత్‌రూమ్‌లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, త్వరలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, ప్రొసీడింగ్ ఇస్తానని హామీ ఇచ్చినట్లు పాస్టర్లు తెలిపారు.

చింతమడుగులో చేపల వేటపై కుదరని సయోధ్య

ఇరు గ్రామాల గంగపుత్ర సంఘాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని అదనపు కలెక్టర్ మాధవరావు వెల్లడి

సమస్య పరిష్కారమయ్యే వరకు చేపల వేటపై నిషేధం



ఆదిలాబాద్, నవంబర్ 12:బూత్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామ గోదావరి నదిలో ఉన్న చింతమడుగులో చేపల వేటకు సంబంధించి నెలకొన్న సమస్య పరిష్కారానికి నిర్వహించిన చర్చలు కొలిక్కి రాలేదు. దస్తూరాబాద్, రాంపూర్ గ్రామాల గంగపుత్ర సంఘాల సభ్యుల మధ్య ఏకాభి ప్రాయం కుదరలేదు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మాధవరావు, మత్స్యశాఖ ఏడీ అవినాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఇరు గ్రామాల సర్పంచ్‌ల సమక్షంలో గంగపుత్ర సంఘాల సభ్యులతో అధికారులు చర్చలు జరిపారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ సంఘాల సభ్యులు అంగీకరించలేదు. దీంతో ఇరు గ్రామాల సంఘాల మధ్య ఒప్పందం కుదిరే వరకు చింతమడుగులో ఎవరూ చేపలు పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్సై సాయికుమార్‌ను అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతమడుగు పరివాహక ప్రాంతంలో ఇరు గ్రామాల సర్పంచ్‌లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇరు గ్రామాల సర్పంచ్‌లు గంగపుత్ర సంఘాల సభ్యులతో మరోసారి చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అప్పటివరకు చింతమడుగులో చేపల వేట చేపట్టకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ యాదవరావు, ఎంపీడీవో సయ్యద్ జావీద్ అలీ, ఎంపీపీ రమేష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో నిర్లక్ష్యం వద్దు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

శాంతిభద్రతలపై సమగ్ర సమీక్ష

కరీంనగర్, నవంబర్ 12: నేరాల నియంత్రణకు పోలీసు అధికారులు తమ సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని, తమ పరిధిలో జరిగే ప్రతి ముఖ్యమైన ఘటనపై తక్షణమే స్పందిస్తూ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీసు అధికారులతో నేరాల నియంత్రణ, శాంతిభద్రతలు, పెండింగ్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, నేర పరిశోధన తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాలు, పోలీస్ స్టేషన్ల వారీగా పరిస్థితు లను పరిశీలించారు. నమోదైన కేసుల స్థితి, దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, చార్జిషీట్ల దాఖలు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు కేసుల పురోగతి, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలపై స్టేషన్ హౌస్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. తమ పరిధిలో జరిగే ప్రతి ముఖ్యమైన నంఘటనపై ముందస్తు అవగాహనతో పాటు సమగ్ర సమాచారం కలిగి ఉ ండాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని, సమస్య ం పెద్దదైన తర్వాత వివరణ ఇచ్చే పరిస్థితి రాకుండా ముందస్తు అంచనా, సమన్వయం, తక్షణ స్పందనతో సమర్థవంతమైన చర్య లు చేపట్టాలని ఆదేశించారు.

ప్రతి ఎస్‌హెచ్‌ఓ, సీఐ తమ పరిధిలోని శాంతిభద్రతలు, నేరాలు, సున్నితమైన ప్రాంతాలు, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, సమస్యాత్మక వ్యక్తులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీపీ సూచించారు. రాజకీయ, ఇతర అనుబంధాలతో నంబంధం లేకుండా నిష్పక్షపాతంగా పరిశీలి ంచాలని ఆదేశించారు. ముఖ్యం గా ఆస్తులకు సంబంధించిన నేరాలు, శారీరక దాడులు, బెదిరింపులు, అక్రమ కార్యకలా పాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నా రు. అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు, కౌన్సెలింగ్ నిర్వహిస్తూ అనుమానితుల కదలికలపై నిర ంతర నిఘా ఉంచాలని తెలిపారు.

వర్యవేక్షణ అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా పగలు, రాత్రి వేళల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను స్వయంగా అంచనా వేయాలని సీపీ సూచించారు. ఎన్‌హెచ్‌ఓలకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ పోలీస్ స్టేషన్ల రోజువారీ పనితీరు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, నేరాల పరిస్థితి, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు.

పెండింగ్ కేసులను నిరంతం ం సమీక్షిస్తూ దర్యాప్తు నాణ్యతను పెంచి, త్వరితగతిన పరిష్కరి ంచాలని సీపీ ఆదేశించారు. చిన్నపాటి ఉ ల్లంఘనలను సైతం నిర్లక్ష్యం చేయకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాన్ని ఉ ల్లంఘించే వారిపై సకాలంలో చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో చట్టంపై గౌరవం పెరగడంతో పాటు నేరస్థుల్లో భయం ఏర్పడుతుందని పేర్కొ న్నారు.

ఎన్‌డీపీఎస్ కేసుల్లో తక్కువ పరిమాణంలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలు పట్టుబ డినా కేసు నమోదు చేయాలని సీపీ ఆదేశించారు. వాటి వెనుక ఉన్న నరఫరా వ్యవస్థ, ప్రధాన సరఫరాదారులు, మధ్యవర్తులు, వినియోగదారుల నెట్‌వర్క్‌పై లోతుగా దర్యాప్తు చేయాలన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాల్లో ఉ న్నప్పటికీ అక్కడి పోలీసులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు.

కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరా, పేకాట, రేషన్ బియ్యం, పశువులు, ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు.

చెన్నూరులో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ఆదిలాబాద్, నవంబర్ 12:మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ అంబా అగస్తేశ్వర స్వామి (శివాలయం)లో నాగుల చవితి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. మహిళలు, చిన్నారులు, కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని పరిసరాల్లోని నాగపుట్ట వద్ద పాలు పోసి, పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాగదేవతను వేడుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాగదేవతను దర్శించుకుని, పూజలు నిర్వహిస్తూ నాగుల చవితి పర్వదినాన్ని భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు.

విశాఖపట్నం పోర్టు వద్ద రూ.560 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సర్బానంద సోనోవాల్

న్యూ ఢిల్లీ, నవంబర్ 13: విశాఖపట్నంలో రూ. 19 కోట్ల వ్యయంతో నిర్మించిన వాటర్‌ఫ్రంట్ ప్రొమెనేడ్‌ను కేంద్ర నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రజలకు అంకితం చేశారు. పోర్టులో మరో నాలుగు నూతన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ. 560 కోట్ల వ్యయంతో విశాఖపట్నం పోర్టులో నూతన అభివృద్ధి పనులను చేపట్టనున్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ వరకు సుమారు 710 మీటర్ల (2,330 అడుగులు), దాదాపు 5.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ పోర్టు ప్రొమెనేడ్ రూపుదిద్దుకుంది. నౌకలు, పోర్టు కార్యకలాపాలను విశాఖ ప్రజలు సురక్షితంగా తిలకించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి సోనోవాల్ తెలిపారు. ''ఇది పోర్టును నగర ప్రజలకు మరింత చేరువ చేసింది. ఈ ప్రాజెక్టును విశాఖ ప్రజలకే అంకితం చేస్తున్నాం'' అని పేర్కొన్నారు.

ఈ ప్రొమెనేడ్‌లో ప్రత్యేకమైన వాటర్‌ఫ్రంట్ వాక్‌వే, రెండు వ్యూ డెక్‌లు? వీటిలో ఒకటి 'టైటానిక్' తరహా వ్యూపాయింట్, ఉద్యానవనం, పబ్లిక్ ప్లాజా, చిన్నారుల ఆటస్థలం, ఫుడ్ కోర్టు, సందర్శకుల కోసం పార్కింగ్ సదుపాయం కల్పించారు. సరకు రవాణా కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, పోర్టుకు సంబంధించిన ఖాళీ స్థలంలోనే దీన్ని నిర్మించారు. క్రూయిజ్ టెర్మినల్ పక్కనే ఉండటం వల్ల ఇది పర్యాటకులను మరింత ఆకర్షించటమే కాక, క్రూయిజ్ ప్రయాణికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుంది.

ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత సమ్మిళిత అభివృద్ధితో సోనోవాల్ అనుసంధానం చేశారు. దీనిలో పౌరులు కేవలం లబ్దిదారులుగా మాత్రమే కాక, దేశ నిర్మాణంలో భాగస్వాములుగా ఉంటారు. ఒకప్పుడు బయటి వ్యక్తులకు మూసివున్న ఒక పోర్టు ఇప్పుడు స్థానికులను ఆహ్వానిస్తోందని, నూతన టెర్మినల్ కాంట్రాక్టుల ద్వారా దాదాపు 500 మంది స్థానికులకు బెర్తులను నిర్వహించే ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

''ప్రతి పౌరుడికి ఒక స్థానం, పాత్ర ఉండేలా అభివృద్ధి జరగాలి అనేది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత'' అని సర్బానంద సోనోవాల్ అన్నారు. ''ప్రజల కోసం ద్వారాలు తెరిచి, స్థానిక యువతకు బెర్తుల నిర్వహణ బాధ్యతను అప్పగించే పోర్టు... ప్రధానమంత్రి దార్శనికతకు నిలువెత్తు రూపం'' అని పేర్కొన్నారు. సుమారు రూ. 580 కోట్ల విలువైన మూడు కార్గో టెర్మినళ్ల నిర్వహణ, కార్యకలాపాల కాంట్రాక్టులకు సోనోవాల్ శంకుస్థాపన చేశారు. వీటిలో డబ్ల్యూక్యూ-1, డబ్ల్యూక్యూ-1ఆర్ఈ, డబ్ల్యూక్యూ-2, డబ్ల్యూక్యూ-3, ఈక్యూ-3 బెర్తులున్నాయి. ఆపరేటర్లు ఈ బెర్తుల్లో క్రేన్లు, కన్వేయర్లు వంటి పనులతో పాటు పర్యావరణ నియంత్రణ చర్యలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దాదాపు 500 మంది స్థానికులకు ఉపాధి కల్పిస్తారు. ''ఈ ప్రాజెక్టుల ద్వారా పీపీపీ నిర్దిష్ట కార్గో రవాణాను సాధించి, బెర్తుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోగలదు'' అని సర్బానంద సోనోవాల్ తెలిపారు.

పోర్టులో మురుగునీటి శుద్ధి కేంద్రం సామర్థ్యాన్ని రోజుకు 10 మిలియన్ లీటర్ల నుంచి 15 మిలియన్ లీటర్లకు పెంచే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టులు... 2027 నాటికి ప్రారంభం అవుతాయి. ఇది భారతదేశంలోని ప్రధాన పోర్టుల్లో అత్యంత లోతైన కంటైనర్ టెర్మినల్స్‌లో ఒకటి. దీని అనుమతి డ్రాఫ్ట్ 16 మీటర్లుగా ఉండగా, నౌకల తిరుగు సమయాన్ని, రవాణా ఖర్చులను తగ్గించేందుకు ఇది ల్యాండ్‌లార్డ్ పోర్టు నమూనాకు మారుతోంది.

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో భారతదేశ పోర్టులను ప్రపంచ స్థాయి సౌకర్యాలుగా తీర్చిదిద్దటంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని సోనోవాల్ కొనియాడారు. పబ్లిక్ ప్రొమెనేడ్ నుంచి మెరుగైన మురుగునీటి వ్యవస్థ వరకు నేటి ప్రాజెక్టులు ప్రజలందరినీ కలుపుకొనిపోయే అభివృద్ధి అనే ప్రధాన మంత్రి దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

''పౌరులు కేవలం ప్రేక్షకులుగా కాకుండా భాగస్వాములు అయినప్పుడే శాశ్వత అభివృద్ధి జరుగుతుంది'' అని సోనోవాల్ అన్నారు. ''సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ స్ఫూర్తి ఇదే. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనకు ఇదే అత్యంత కచ్చితమైన మార్గం'' అని అన్నారు. ఆ ప్రాజెక్టులకు ముద్దతిచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ప్రభుత్వానికి సర్బానంద సోనోవాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం లోక్‌సభ సభ్యులు ఎం. శ్రీభరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్, శాసనసభ్యులు సి. వంశీ కృష్ణ శ్రీనివాస్, పి. విష్ణుకుమార్ రాజు, పోర్టు చైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా, పోర్టు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మర్రిచెట్టు శివాలయంలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

మామిళ్ల సమీపంలోని శివాలయ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నాగపుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న మహిళా భక్తులు కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు

కరీంనగర్, నవంబర్ 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండల పరిధిలోని సీతారాంపురం-లక్ష్మీపురం రహదారిపై మామిళ్ల సమీపంలోని మర్రిచెట్టు శివాలయ ప్రాంతంలో నాగుల చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి నాగపుట్టలో పాలు పోశారు.

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీలైన మర్కోడు, ఆళ్లపల్లి, అనంతోగు పరిధిలోని గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో మర్రిచెట్టు శివాలయానికి చేరుకున్నారు. నాగదేవతకు పూజలు నిర్వహించి, నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు.

తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలు ప్రశాంత వాతావరణంలో భక్తిప్రపత్తులతో కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి భారతమ్మ, విజయలలిత, అబ్బు జానకమ్మ, నరెడ్ల ఉమాదేవి, బోడకుంట స్వరూప, బూరుగడ్డ హైమావతి, సరళ, కందిమల్ల స్వరూప, చిట్టి ప్రియాంక, నరెడ్ల లక్ష్మి, గొగ్గల రమణ, మంత్రి సుజాత, కందిమల్ల దేవి, నరెడ్ల సుజాత, అబ్బు రమాదేవి, మండలోజు సుజాత, అబ్బు నాగమణి, లక్ష్మి, కందిమల్ల రమ్య, తులం సుజాత, నర్సమ్మ, నరెడ్ల నాగరత్నం, తులం వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వ్యర్థాలను సుస్థిర నిర్మాణ వనరులుగా మార్చే సాంకేతిక పరిజ్ఞానాలపై భారత్, నార్వే సంయుక్త అన్వేషణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 13: ''సిమెంటు, నిర్మాణ రంగంలో వ్యర్థాల నుంచి వనరుల పరిష్కారాలు'' అనే అంశంపై భారత్?నార్వే చర్చలను న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటెట్ సెంటర్లో 2026 నవంబర్ 10న భారత శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి (సీఎస్ఐఆర్), సిన్‌టెఫ్, నార్వే పరిశోధనా మండలి నిర్వహించాయి. సీఎస్ఐఆర్, సిన్‌టెఫ్, నియంత్రణ సంస్థలు, సిమెంటు, నిర్మాణ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను ఈ వేదిక ఒక్క చోటకు చేర్చింది. ఈ చర్చల్లో సుస్థిర వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ కోసం సహకార విధానాలను అన్వేషించారు. మే నెలలో నార్వే పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, నార్వే ప్రధాన మంత్రి శ్రీ జోనాస్ గార్ స్టోర్ నిర్దేశించిన దార్శనికతకు అనుగుణంగా ఈ చర్చలు సకాలంలో జరిగాయి. ఆ దార్శనికతలో పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ, స్వచ్ఛ సాంకేతిక, పరిశోధనలను కేంద్రంగా భారత్-నార్వే సంబంధాన్ని హరిత వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచారు. ఈ చర్చలో సీఎస్ఐఆర్?సీబీఆర్ఐ ప్రొఫెసర్ ఎస్‌కే సింగ్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వాగతం పలికారు.

ప్రారంభ కార్యక్రమంలో సీఎస్ఐఆర్ ప్రధాన కార్యాలయ ఐఎస్‌టీవీడీ అధిపతి డాక్టర్ రామస్వామి బన్సల్, న్యూఢిల్లీలోని నార్వే ఎంబసీకి చెందిన డాక్టర్ అర్విన్ గాడ్గిల్, నార్వేలోని సిన్‌టెఫ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కారే హెల్గే కార్స్‌టెన్సెన్, సీఎస్ఐఆర్?సీబీఆర్ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ ప్రదీప్ కుమార్ తదితరులు ప్రసంగించారు. పరిశోధన ఫలితాలను ఆచరణాత్మకమైన, విస్తరించదగిన పరిష్కారాలుగా మార్చడంపై దృష్టి సారించి, సీఎస్ఐఆర్ సంస్థలు, సిన్‌టెఫ్, పారిశ్రామిక భాగస్వాముల సహకారంతో ఉమ్మడి సాంకేతిక ఆధారిత ప్రతిపాదనల ద్వారా భారత్-నార్వే సహకారాన్ని బలోపేతం చేయడంపై ఈ చర్చలు దృష్టి సారించాయి.

సరళ ఆర్థిక వ్యవస్థ నుంచి పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ దిశగా వచ్చిన మార్పులతో పాటు నిర్మాణ, పారిశ్రామిక వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ ఆర్ ప్రదీప్ కుమార్ వివరించారు. నిర్మాణం, కూల్చివేత (సీ అండ్ డీ) వ్యర్థాలు, స్టీల్ స్లాగ్, ఫ్లై యాష్, రెడ్ మడ్, ఇతర పారిశ్రామిక అవశేషాలను ఉపయోగించుకొనే విధానాలు, ప్రాసెసింగ్ టెక్నాలజీలు, ప్రామాణీకరణ, ఆర్థిక సాధ్యాసాధ్యాలు, మార్కెట్ ఆవశ్యకతకు సంబంధించిన సవాళ్లపై చర్చించారు.

''పీవోపీలు, ప్రమాదకర వ్యర్థాలను సురక్షితంగా నిర్మూలించడం'' అంశంపై జరిగిన సాంకేతిక సమావేశానికి సిన్‌టెఫ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కారే హెల్గే కార్స్‌టెన్సెన్, సీఎస్ఐఆర్?ఎన్ఈఈఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ కుమార్ నాయకత్వం వహించారు. ఈ సమావేశంలో నిరంతర సేంద్రీయ కాలుష్య కారకాలు (పీవోపీలు), డీడీటీ, పీసీబీ కలుషిత పదార్థాలు, తదితర ప్రమాదకరమైన వ్యర్థాలను అనుకూల విధానాల్లో శుద్ధి చేయడానికి సిమెంట్ బట్టీల కో ప్రాసెసింగ్ సామర్థ్యంపై చర్చించారు. స్టాక్‌హోమ్ కన్వెన్షన్ ఒప్పందాలకు అనుగుణంగా భారతదేశ జాతీయ అమలు ప్రణాళికను, 2025 సీడీడబ్ల్యూ నియమాలు, సంబంధిత నిబంధనలు, నిల్వ ఉన్న పీవోపీ ఇన్వెంటరీ జాబితాను సీఎస్ఐఆర్?ఎన్ఈఈఆర్ఐ సమర్పించింది. నియంత్రిత అధిక ఉష్ణోగ్రత వరిస్థితుల్లో ప్రమాదకరమైన సేంద్రీయ కలుషితాలను నాశనం చేయడంలోనూ, సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు బదులుగా వ్యర్థాల నుంచి లభించే ప్రత్యామ్నాయ ఇంధనాలను ఉపయోగించడంలోనూ సిమెంట్ బట్టీల సామర్థ్యాన్ని సిన్‌టెఫ్ సమర్పించిన అంతర్జాతీయ అనుభవాలు తెలియజేశాయి. ఈ చర్చలు సముచితమైన సాంకేతిక నియమావళి, నియంత్రిత పారిశ్రామిక ప్రయోగాలు, ఉద్గారాల పర్యవేక్షణ, నియంత్రణల అమలు ఆవశ్యకతను కూడా తెలియజేశాయి.

ఫ్లైయాష్, కాపర్ స్లాగ్, రెడ్ మడ్, ప్లాస్టిక్ వ్యర్థాలు, స్టీల్ గ్రిట్, ఇతర పారిశ్రామిక ఉప ఉత్పత్తులను రోడ్డు నిర్మాణం, జియోపాలిమర్ కాంక్రీట్, ప్రత్యేక కంకర, విలువ ఆధారిత నిర్మాణ ఉత్పత్తుల్లో వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను సీఎస్ఐఆర్?సీఆర్ఆర్ఐ, సీఎస్ఐఆర్?ఏఎంపీఆర్ఐ వరిశోధనా కార్యక్రమాలు తెలియజేశాయి. ప్రమాదకరమైన వ్యర్థాల సురక్షితమైన నిర్వహణ, తొలగింపునకు సంబంధించి ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతిక అవసరాలపై సీఎస్ఐఆర్?ఎన్ఈఈఆర్ఐ, పారిశ్రామిక ప్రతినిధులు చర్చించారు.

సీ అండ్ డీ వ్యర్థాల రీసైక్లింగ్‌పై సిన్‌టెఫ్‌కు చెందిన డాక్టర్ క్రిస్టియన్ జూన్ ఎంగెల్సన్ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగింది. రీసైకిల్ చేసిన కంకర ఆధారిత నిర్మాణ ఉత్పత్తులు, మొబైల్ రీసైక్లింగ్ యూనిట్లు, మలినాలను తొలగించడానికి మెరుగైన ప్రాసెసింగ్ పద్ధతులతో సహా అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై ఈ కార్యక్రమంలో చర్చించారు. ''నిర్మాణంలో స్లాగ్‌లు ఇతర ఉప ఉత్పత్తుల వినియోగం''పై సీఎస్ఐఆర్?సీబీఆర్ఐ ప్రొఫెసర్ ఎన్‌కే సింగ్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నిర్మాణ సామగ్రిలో వాటి ఉపయోగాలను, పారిశ్రామిక వ్యర్థాల సుస్థిర వినియోగ ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు.

భవిష్యత్తు సహకారానికి అవకాశాలున్న అనేక ప్రాధాన్య రంగాలను ఈ చర్చలు గుర్తించాయి. వాటిలో రెండు నుంచి మూడు భారత్?నార్వే సంయుక్త పరిశోధనా ప్రతిపాదనల రూపకల్పన, హానికర వ్యర్థాల శుద్ధి కోసం పైలట్-స్థాయి ప్రదర్శన ప్రాజెక్టులు, డీడీటీ, పీసీబీ కలుషిత వ్యర్థాల తొలగింపునకు సాంకేతిక మార్గదర్శకాలు, వ్యర్థాల నుంచి తయారయ్యే నిర్మాణ సామగ్రి అభివృద్ధి, పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యాలను బలోపేతం చేయడం తదితరమైనవి ఉన్నాయి.

ద్వైపాక్షిక పరిశోధనను, సాంకేతిక సహకారాన్ని బలోపేతం చేయడం, పునర్వినియోగ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించడం, సుస్థిరమైన, వనరుల సామర్థ్యం కలిగిన సిమెంట్, నిర్మాణ రంగాల దిశగా మార్పును వేగవంతం చేయడానికి ఉమ్మడి ప్రాధాన్యమిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది.

నాణ్యమైన బొగ్గు సరఫరానే సింగరేణి లక్ష్యం

సింగరేణి బొగ్గు కోసం పోటీపడుతున్న పరిశ్రమలు..

రామగుండం ఏరియా జీఎం లలిత్‌కుమార్



కరీంనగర్, నవంబర్ 13: వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడమే సింగరేణి ప్రధాన లక్ష్యమని రామగుండం ఏరియా జీఎం డి. లలిత్‌కుమార్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా రామగుండం ఏరియాలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత ప్రమాణాలతో కూడిన బొగ్గును విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

బొగ్గు వెలికితీత సమయంలో బండరాళ్లు, మట్టి, షేల్ పొరలను వేరు చేసి మంచి గ్రేడ్ బొగ్గును సరఫరా చేయాలని సూచించారు. జీడీకే-2ఏ భూగర్భ గనిలో షేల్ పొరలను వేరు చేస్తూ నాణ్యతను పెంచినట్లు వివరించారు. జీడీకే-1 ఇంక్లైన్‌లో నాణ్యమైన బొగ్గు సరఫరా కారణంగా స్థానిక వినియోగదారులు రోజుకు సుమారు 500 టన్నులు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.

ప్రైవేటు బొగ్గు సంస్థల నుంచి పోటీ ఉన్న నేపథ్యంలో నాణ్యతతోనే వినియోగదారులను నిలబెట్టు కోగలమని రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం వెంకట రమణ అన్నారు. ప్రతి ఉద్యోగి నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించి, నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన కరపత్రాలను ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వోటూ జీఎం కె. చంద్రశేఖర్, ఏజీఎం కాశీ విశ్వేశ్వరరావు, క్వాలిటీ అధికారులు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన కేంద్ర మంత్రి శ్రీ జితేంద్ర సింగ్..

న్యూఢిల్లీ, నవంబర్ 13: యూరప్‌తో భారత శాస్త్రీయ సంబంధాలను బలోపేతం చేయడం, శాస్త్ర, సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్యాలను విస్తరించడమే లక్ష్యంగా మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నేడు ఇటలీకి బయలుదేరారు. భారత ప్రతినిధి బృందానికి నేతృత్వం వహిస్తున్న కేంద్ర మంత్రి.. అంతరిక్షం, ఏరోస్పేస్, పరిశోధన సహకార రంగాలకు సంబంధించిన ఇటలీ మంత్రులతో చర్చలు జరపనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా ఉన్నతస్థాయి ద్వైపాక్షిక సమావేశాలు, రోమ్‌లో రెండో భారత్-ఇటలీ శాస్త్ర, ఆవిష్కరణల చర్చలు-2026, ట్రియెస్టేలోని ప్రముఖ శాస్త్రీయ పరిశోధనా సంస్థల సందర్శన కార్యక్రమాలు జరగనున్నాయి. పరిశోధన, వ్యూహాత్మక సాంకేతికతలు, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ పర్యటన వేదిక కానుంది.

నవంబర్ 12న రోమ్‌లో జరగనున్న రెండో భారత్-ఇటలీ శాస్త్ర, ఆవిష్కరణల చర్చలు-2026లో ఇరు దేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రీయ సంస్థలు, పరిశోధకులు, ఆవిష్కరణ రంగ ప్రతినిధులు, సాంకేతిక ఇంక్యుబేటర్లు పాల్గొననున్నాయి. పరిశోధనలో నాణ్యత, వ్యూహాత్మక సాంకేతికతలు, పరిశోధన ఫలితాలను ఆవిష్కరణలుగా మలచడం, సంస్థాగత భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, భవిష్యత్తు సహకారం కోసం ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం వంటి అంశాలపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించనుంది.

ఇటలీ విశ్వవిద్యాలయాలు, పరిశోధన శాఖ మంత్రి అన్నా మారియా బెర్నినీ, అంతరిక్షం, ఏరోస్పేస్ విధానాల బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి అడోల్ఫో ఉర్సోతో డాక్టర్ జితేంద్ర సింగ్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.

ప్రజాకవి కాళోజి ఆశయాలు ఎప్పటికీ సజీవం

నల్గొండ, నవంబర్ 13: మహాకవి కాళోజి నారాయణరావు 24వ వర్ధంతిని పురస్కరించుకుని కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, పోరాట స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. తన కలం ద్వారా సమాజంలోని అన్యాయాలు, అక్రమాలు, ప్రజా సమస్యలను నిర్భయంగా ఎత్తిచూపిన గొప్ప ప్రజాకవి అని అన్నారు. ప్రజల కష్టాలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ సమాజంలో చైతన్యం నింపేందుకు కాళోజి నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల పక్షాన నిలబడి, వారి హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నిస్వార్థ ప్రజానాయకుడని కొనియాడారు.

సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించాలని, ప్రజల పక్షాన నిలబడాలని తన సాహిత్యం ద్వారా కాళోజి సందేశమిచ్చారని తెలిపారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆశయాలు, ఆలోచనలు, రచనలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని అన్నారు. కాళోజి చూపిన ప్రజాస్వామ్య, సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు.

రోడ్డు వినియోగదారుతో అనుచిత ప్రవర్తన.. బీజ్‌వాసన్ యూజర్ ఫీ వసూలు ఏజెన్సీపై నెల పాటు నిషేధం విధించిన ఎన్‌హెచ్ఏఐ

న్యూఢిల్లీ, నవంబర్ 13 :వినియోగదారుల నుంచి రుసుమును వసూలు చేసే ఏజెన్సీకి వ్యతిరేకంగా భారతదేశ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కఠిన చర్యలను తీసుకుంది. దీనిలో భాగంగా ఎన్‌హెచ్ఏఐ ఆధీనంలోని ప్రస్తుత టెండర్లు, లేదా భావి టెండర్ల ప్రక్రియలో ఒక నెల పాటు పాలువంచుకోకూడదంటూ మెస్సర్స్ రిద్ధి సిద్ధి అసోసియేట్స్ పై నిషేధాన్ని విధించారు. ఏజెన్సీకి రూ.15 లక్షల జరిమానాను కూడా విధించారు. 2026 నవంబర్ 5న ఎన్‌హెచ్ -248బీ బీలోని బీజ్‌వాసన్ ఫీ ప్లాజాలో రహదారి వినియోగదారులతో ఏజెన్సీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించిన కారణంగా ఎన్‌హెచ్ ఏఐ పైన ప్రస్తావించిన మేరకు చర్యలు తీసుకుంది.

సంఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకొని ఎన్‌హెచ్ఏఐ ఒక షో కాజ్ నోటీసును కూడా జారీ చేసింది. దానిలో ఏజెన్సీని, దాని యజమానులు/ డైరెక్టర్లను ఒక సంవత్సరం పాటు ఎన్‌హెచ్ఏఐ భావి టెండర్లలో పాలుపంచుకోకుండా నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రస్తావించారు. ఏజెన్సీ ఈ నెల 14న ఫీ ప్లాజాను నిర్వహణ బాధ్యతలను కొత్త ఏజెన్సీకి అప్పగించాలని కూడా ఆదేశించారు.

కాంట్రాక్టు అగ్రిమెంటు ప్రకారం, వినియోగదారుల వద్ద నుంచి సుంకాన్ని వసూలు చేసే ఏజెన్సీ ఫీ ప్లాజాలో నియమించిన ఉద్యోగుల ప్రవర్తనతో పాటు, క్రమశిక్షణకు కూడా బాధ్యతను తీసుకోవాలి.



ఆరుతడి పంటల సాగుతోనే మేలు!

నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
వరికి బదులుగా జొన్న, సజ్జ, మినుము, పెసర సాగుకు ప్రాధాన్యం
భూసార పరిరక్షణకు పంట మార్పిడి విధానం పాటించాలి
నర్సాపూర్‌లో రైతులకు అవగాహన కల్పించిన ఏఈఓ శ్యామ్‌కుమార్



నిజామాబాద్, నవంబర్ 13: 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శుక్రవారం ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గుజ్జేటి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావం, భూసార పరిరక్షణ, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు.


ఈ సందర్భంగా ఏఈఓ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ముందుగానే అప్రమత్తమై సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో పండే జొన్న, సజ్జ, మినుము, పెసర, కూరగాయల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని చెప్పారు. దీనివల్ల నీటి ఎద్దడిని తట్టుకోవడంతోపాటు పెట్టుబడి నష్టాలను తగ్గించుకుని ఆర్థికంగా లాభపడవచ్చని పేర్కొన్నారు.

భూసారాన్ని కాపాడుకునేందుకు రైతులు పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఏఈఓ సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. తద్వారా భూమి ఆరోగ్యాన్ని, నీటి వనరులను భావితరాలకు అందించవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బస్సాపురం సంధ్య-రాజశేఖర్, ఉపసర్పంచ్ రాజ్‌కుమార్, రైతులు సంజీవ్, రాకేష్, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.3 లక్షలతో వైకుంఠ రథం వితరణ.. ఉప సర్పంచ్ ఉదారత!

జన్మదినం సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం 'స్వర్గ రథం' అందజేత
గ్రామ పంచాయతీకి వైకుంఠ రథాన్ని అందించిన మోర్తాడ్ ఉదయ్
కోనాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకూ అందుబాటులోకి
దాతృత్వాన్ని అభినందించిన సర్పంచ్, గ్రామస్థులు



నిజామాబాద్, నవంబర్ 13: నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మోర్తాడ్ ఉదయ్ తన ఉదారతను చాటుకున్నారు. సుమారు రూ.3 లక్షల సొంత నిధులతో తయారు చేయించిన నూతన వైకుంఠ రథాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీకి వితరణగా అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని, స్వర్గీయ తండ్రి జ్ఞాపకార్థం గ్రామ ప్రజల కోసం రూ.3 లక్షల విలువైన 'స్వర్గ రథాన్ని' అందించినట్లు ఉదయ్ తెలిపారు.

గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు, ముఖ్యంగా నిరుపేద కుటుంబాలు అంతిమయాత్ర నిర్వహించేందుకు, మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వారి కష్టాలను దృష్టిలో ఉంచుకుని సామాజిక బాధ్యతగా ఈ వైకుంఠ రథాన్ని సమకూర్చినట్లు వివరించారు. ఈ రథం కోనాపూర్ గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఉప సర్పంచ్ ఉదయ్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో 4,674 మందికి కొత్తగా చేయూత పింఛన్లు

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
నియోజకవర్గంలో 37,120కు చేరిన పింఛన్‌దారుల సంఖ్య
పింఛన్ల కోసం ఏటా రూ.101.94 కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వం
అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

నల్గొండ, నవంబర్ 13:అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ పథకం ద్వారా అండగా నిలుస్తోందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ పరిధిలోని కోదాడ, చిలుకూరు, మునగాల, నడిగూడెం, మోతే, అనంతగిరి మండలాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ప్రభుత్వం పింఛన్ల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.

ఈ పథకం కింద వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, హెచ్ఐవీ బాధితులు, పైలేరియా, డయాలసిస్ బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున, వికలాంగులకు రూ.4,016 చొప్పున పింఛన్లు అందిస్తున్నారు. కోదాడ నియోజకవర్గంలో కొత్తగా 4,674 మందికి పింఛన్లు మంజూరయ్యాయని, దీంతో మొత్తం లబ్ధిదారుల సంఖ్య 37,120కు చేరిందని తెలిపారు. వీరికి పింఛన్ల రూపంలో ప్రభుత్వం ఏటా రూ.101.94 కోట్లు చెల్లిస్తోందని పేర్కొన్నారు. ఈ సాయం వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ మల్సూర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, వివిధ మండలాల నాయకులు, గ్రామాల సర్పంచులు, అధికారులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటి యువతే రేపటి జాతి నిర్మాతలు

లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపాల్



హైదరాబాద్, నవంబర్ 13: ప్రతి వ్యక్తి ఎదుగుదలకు పటిష్టమైన పూనాది తాను ఆర్జించిన విద్య, సంస్కారవంతమైన జీవనశైలిలను అలవర్చుకున్న నేటి యువతీయువకులు రేపటి సుసంపన్న వికసిత భారతానికి నిర్మాతలని ప్రముఖ కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపాల్, లీడ్ ఇండియా అధ్యక్షులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు సిద్ధిపేట జిల్లాకు చెందిన పిఎమ్ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొడకండ్ల, తోగుట పాఠశాల ప్రాంగణాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ విజ్ఞాన సమపార్జన ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి రోజు, ప్రతి క్షణం తెలియని విషయాలను తెలుసుకోవడానికి కృషి చేయాలని సూచించారు. అర్థం కాని పాఠ్యాంశాలను అడిగి తెలుసుకోవాలని, అజ్ఞానమనే చీకట్లోంచి జ్ఞానమనే వెలుగులోకి రావాలని కోరారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని దశల వారీగా సాధిస్తూ సమోన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని, కసితో కృషి చేసి చదువుల తల్లి దీవెనలతో జ్ఞానవంతులు, సద్గుణవంతులు కావాలని మార్గనిర్దేశం చేశారు. లీడ్ ఇండియా-2047 స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గాలిపెల్లి నాగేశ్వర్, శ్రీనివాసాచారి చారి శిక్షకుల నేతృత్వంలో పాఠశాల పిల్లలకు డిజిటల్ యుగపు సమస్యలు, సవాళ్లను అధిగమించి ఎదగడానికి అవసరమైన మెళకులకు అందించారు. అనంతరం అతిథులను హెచ్ఎం రవీందర్ సింగ్, ఉపేందర్‌ల నాయకత్వంలో పాఠశాల యాజమాన్యం అతిథులను ఘనంగా సత్కరించింది. ఈ సమావేశాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్

మహబూబ్‌నగర్, నవంబర్ 12: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సక్రమంగా కురవక ఎండిపోయిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులు వెంటనే నమోదు చేయాలని నారాయణపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ సూచించారు. పంట నష్టం గణన సర్వేను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ శివారులో ఎండిపోయిన వరి, కంది, పత్తి పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని గుర్తించారు. పొలాల్లో పంటల పరిస్థితిని పరిశీలించి, రైతులకు జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సక్రియ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులను ఆదుకునే ఉద్దేశంతో కరువు మండలాలుగా ప్రకటిం చిన నేపథ్యంలో పంట నష్టాల వివరాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామాల వారీగా పంటల సాగు విస్తీర్ణం, ఎండిపోయిన పంటల వివరాలను క్షేత్రస్థాం ులో పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. పంట నష్టం గణన సర్వేను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత వివరాలను ఉన్నతాధికారులకు అందించా లని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించా రు. రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందించేందుకు అవసరమైన వివరాల నమోదును పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు.

పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

నల్గొండలో ఏటా 500 చొప్పున 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
చందనపల్లి డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు చేపట్టాలి
ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలు



నల్గొండ, నవంబర్ 13:ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రానున్న పది రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ధాన్యం ముందుగానే కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున ఈ రెండు ప్రాంతాల్లో ముందుగా కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ బి. చంద్రశేఖర్, ధాన్యం సేకరణ అధికారులతో 2026-27 ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతిరోజూ గంటపాటు ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వ గోదాములను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో గోదాముల నిర్వహణకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వచ్చే రెండేళ్లలో జిల్లాకు అవసరమైన గోదాములను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.2028 జూన్ నాటికి ఎన్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. అప్పటికి పెరిగే ధాన్యం దిగుబడులకు అనుగుణంగా నిల్వ సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, సాగునీటి వినియోగం, విద్యుత్ సరఫరా, ఆరుతడి పంటల సాగుపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. వచ్చే వర్షాకాలం వరకు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయని, నీటి లభ్యత, అది ఎంతకాలం సరిపోతుందనే వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

విద్యుత్ సరఫరాపై ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాసరావుతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం రోజుకు 14 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేవని ఎస్ఈ వివరించారు.

నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో మామిళ్లగూడెం సమీపంలో 12 టవర్లతో ఇందిరమ్మ టవర్స్ నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో టవర్‌లో 40 ఇళ్ల చొప్పున మొత్తం 480 ఇళ్లు నిర్మించేందుకు ఆరు ఎకరాల భూమిని జిల్లా యంత్రాంగం ప్రతిపాదించగా, మంత్రి ఆమోదం తెలిపారు. వెంటనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఏడాదిలోగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. నల్గొండ పట్టణంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఏటా 500 చొప్పున మొత్తం 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.

చందనపల్లి డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలు లేని ప్రాంతంలో వంద ఎకరాల స్థలాన్ని గుర్తించి నూతన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే నగరపాలక సంస్థ ద్వారా రుణం తీసుకుని నిర్మాణం చేపట్టాలన్నారు.

ఛాయా సోమేశ్వరస్వామి దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో అక్కడ పార్కు ఏర్పాటు, చెరువు కట్ట సుందరీకరణ, ఆలయ అభివృద్ధి, పానగల్ ఉదయసముద్రం నుంచి తాగునీటి నరఫరా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా డంపింగ్ యార్డును వెంటనే తరలించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో 7 లక్షల మెట్రిక్ టన్నుల సన్నధా న్యం, 2.35 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డుధాన్యం ఉంటుందని వివరించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం 307 కేంద్రాలను ప్రతిపాదించగా, ఇప్పటికే 100 కేంద్రాలను ప్రారంభించి, 65 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటివరకు 55,174 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు హఫీజ్ ఖాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, పౌరసరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఇరిగేషన్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు..

మహబూబ్‌నగర్, నవంబర్ 12: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం సోదాలు నిర్వహిస్తున్నారు.

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణ గౌడ్ కార్యాలయ గదిలో అధికారులు తనిఖీలు చేపట్టి, కీలక రికార్డులను పరిశీలిస్తున్నారు. ఏసీబీకి అందిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఏసీబీ అధికారులు సత్యనారాయణ గౌడ్ నివాసంలోనూ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లాలో మెఫెడ్రోన్ తయారీ రహస్య కేంద్రాన్ని ఛేదించిన కేంద్ర నార్కోటిక్స్ బ్యూరో

న్యూఢిల్లీ, నవంబర్ 13:అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల తయారీ, సరఫరా వ్యవస్థపై కేంద్ర నార్కోటిక్స్ బ్యూరో (సీబీఎన్) కీలక చర్యలు చేపట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లా తాజోపూర్ పారిశ్రామిక ప్రాంతంలో మెఫెడ్రోన్ (ఎండీ)ను రహస్యంగా తయారు చేస్తున్న ప్రయోగశాలను గుర్తించి ధ్వంసం చేసింది. ఆపరేషన్ వజ్ర 3.0లో భాగంగా ఈ చర్యలు చేపట్టింది.

సీబీఎన్ మధ్యప్రదేశ్ విభాగం సేకరించిన నిర్దిష్ట నిఘా సమాచారంతో.. సీబీఎన్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ విభాగాలకు చెందిన సంయుక్త బృందం 2026 నవంబర్ 8న దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా క్రియాశీలంగా పనిచేస్తున్న రహస్య సింథటిక్ మాదకద్రవ్యాల తయారీ కేంద్రాన్ని గుర్తించి ఛేదించింది.

ఈ ఆపరేషన్‌లో వివిధ తయారీ దశల్లో ఉన్న 11.7 కిలోల మెఫెడ్రోన్ (ఎండీ)ను స్వాధీనం చేసుకున్నారు. మెఫెడ్రోన్ తయారీలో కీలకంగా ఉపయోగించే 20.9 కిలోల 2-బ్రోమో-4-మిథైల్‌ప్రొపియోఫెనోన్‌తో పాటు, 3.5 కిలోల ఎసిటిక్ అన్‌హైడ్రైడ్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అలాగే డైక్లోరోమీథేన్, హైడ్రోక్లోరిక్ యాసిడ్, సోడియం బైకార్బొనేట్, సోడియం క్లోరైడ్, ఆర్గానిక్ అమైన్‌లతో సహా సుమారు 119.9 కిలోలు/లీటర్ల వివిధ రకాల రసాయనాలు, ద్రావకాలు, తయారీ ప్రక్రియలో ఉపయోగించే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఆపరేషన్‌లో రహస్య ప్రయోగశాలకు సంబంధించిన పూర్తి మౌలిక సదుపాయాలను కూడా స్వాధీనం చేసుకుని, వాటిని ధ్వంసం చేశారు. వీటిలో పారిశ్రామిక గ్రైండర్లు, మిక్సర్లు, స్టీల్ ట్యాంకులు, పాత్రలు, వేడి చేసే పరికరాలు, గాజుతో తయారు చేసిన రియాక్షన్, డిస్టిలేషన్ ఉపకరణాలు, ఉష్ణోగ్రతను కొలిచే పరికరాలు, వోల్టేజ్ బ్యాలెన్సర్లు, సింథటిక్ మాదకద్రవ్యాల అక్రమ తయారీకి ఉపయోగించే ఇతర పరికరాలతోపాటు వ్యక్తిగత రక్షణ పరికరాలు ఉన్నాయి.

ఈ దాడుల్లో అక్రమ మాదకద్రవ్యాల తయారీ వ్యవస్థతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులను ఎన్‌డీపీఎస్ చట్టం 1985 కింద అరెస్టు చేశారు. ఈ వ్యవస్థ ఇతర రాష్ట్రాల్లోనూ విస్తరించిందా, ముడి రసాయనాల సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది, ఆర్థిక లావాదేవీల సంబంధాలు, మాదకద్రవ్యాల పంపిణీకి ఉద్దేశించిన మార్గాలు ఏమిటన్న అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ మొత్తం స్వాధీనం, తదుపరి విచారణకు సంబంధించిన ప్రక్రియలన్నింటినీ ఎన్‌డీపీఎస్ చట్టం 1985 నిబంధనలకు అనుగుణంగా, నిర్దేశిత చట్టపరమైన విధానాలను అనుసరించి నిర్వహించారు.

ఈ రహస్య ప్రయోగశాలను ధ్వంసం చేయడం ద్వారా పెద్ద మొత్తంలో మెఫెడ్రోన్ అక్రమ తయారీ, పంపిణీని అడ్డుకోగలిగారు. అంతర్రాష్ట్ర సింథటిక్ మాదకద్రవ్యాల వ్యవస్థకు ఈ చర్య గట్టి ఎదురుదెబ్బగా నిలిచింది.

2026లో ఇప్పటివరకు సీబీఎన్ ఆరు రహస్య ప్రయోగశాలలను ఛేదించి, 130.2 కిలోల మెఫెడ్రోన్ (ఎండీ), 1,465.4 కిలోలు/లీటర్ల మాదకద్రవ్యాల తయారీకి ఉపయోగించే రసాయనాలను స్వాధీనం చేసుకుంది. ఈ కేసులకు సంబంధించి 20 మంది అనుమానితులను అరెస్టు చేసింది.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల రహస్య తయారీని అరికట్టేందుకు కేంద్ర నార్కోటిక్స్ బ్యూరో (సీబీఎన్) నిరంతరం అప్రమత్తతతో, అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తోందని ఈ ఆపరేషన్ ప్రతిబింబిస్తోంది. రహస్య మాదకద్రవ్యాల తయారీ వ్యవస్థలను ఛేదించడం, మాదకద్రవ్యాల తయారీకి ఉపయోగించే రసాయనాలు దారి మళ్లకుండా నిరోధించడం, అంతర్రాష్ట్ర అక్రమ రవాణా ముఠాలను గుర్తించి వాటి కార్యకలాపాలను అడ్డుకోవడం, ఎన్‌డీపీఎస్ చట్టం 1985 నిబంధనలను అమలు చేయడం వంటి చర్యలను సీబీఎన్ నిరంతరం కొనసాగిస్తోంది. 'సషా ముక్త్ భారత్, వికసిత్ భారత్' జాతీయ లక్ష్య సాధనకు కూడా తన వంతు కృషి చేస్తోంది.

సాగునీటి వివక్షత పై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ,ప్రాజెక్టులపై జరిగిన అన్యాయంపై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటారు. నీటిపారుదల శాఖలో వివిధ పదవులలో, హోదాలలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్నుదన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది..

"జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహానుభావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన.

ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939 ? 2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలి సారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవ రావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం.

విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రు లయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధి లో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు.

నవంబర్ 14...ఆర్. విద్యాసాగర్‌రావు జయంతి



బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజీనీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లికి వెళ్లారు. కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసు కున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్సరాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహిం చడంతో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగాహన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబరులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించబడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.

2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారతదేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీత ను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాలన్నింటినీ కలిపి.. 'నీళు -నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు.

ఐక్యరాజ్య సమితి ఇన్సిరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యుడిగా, సెంట్రల్ వాటర్ కమిషన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు. 12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు.

సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా

సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు.

కొంత కాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగతులైనారు.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

ఆంధ్రాబ్యాంక వ్యవస్థాపకులు
శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి పేరుతో స్థాపించిన
డా॥ పట్టాభి కళా పీఠము
(ప్రతిభకు పట్టాభిషేకం)
(రి. 234/2010)
ప్లాట్ నెం. ఎ/404, శివ గ్రీన్ వ్యాలీ, గోరంట్ల, గుంటూరు - 522 034.

ఆహ్వానము

డా॥ పట్టాభి జయంతి –
పట్టాభి అవార్డ్స్–2025 ప్రదానోత్సవ సభ
(సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేకం)

తేది : 14-11-2026 (2వ శనివారం)
వేదిక : పెన్షనర్ల భవనం
తాలూకా కాంపౌండ్, బ్రాడీపేట, గుంటూరు.
సమయం : ఉదయం 10 గం॥లకు

సభా కార్యక్రమం

సభాధ్యక్షులు :
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్
అధ్యక్షులు, డా॥ పట్టాభి కళాపీఠము

ముఖ్య అతిథి :
గౌ॥ శ్రీమతి పాడాటి తేజస్వినీ గారు
అధ్యక్షురాలు, ఆం.ప్ర. సృజనాత్మక, సాంస్కృతిక సమితి, అమరావతి

విశిష్ట అతిథి :
ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

విశిష్ట అతిథి & పుస్తక ఆవిష్కర్త :
డా॥ ఓలేటి పార్వతీశం గారు
దూరదర్శన్ విశ్రాంత కార్యక్రమ నిర్వహణాధికారి, హైదరాబాద్
డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్ గారు ముద్రించిన
'శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి రచనలు–సమాలోచన' పుస్తకావిష్కరణ

ఆత్మీయ అతిథులు :
ఆచార్య పి. బ్రహ్మాజీరావు గారు
ప్రొఫెసర్, నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు
ఆచార్య మక్కెన శ్రీను గారు
ప్రొఫెసర్, ఎన్.టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం

శ్రీ తూములూరి నారాయణదాసు – వినయాదేవి స్మారక
జీవిత సాఫల్య పురస్కారం
ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు
ఉపకులపతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్
(రూ. 10,000/– నగదు, శాలువ, ప్రశంసాపత్రము, జ్ఞాపిక)
ప్రదాత : డా॥ తూములూరి రాజేంద్రప్రసాద్, గుంటూరు

శ్రీ పావులూరి మోహన్‌రావు స్మారక ప్రతిభా
స్త్రీ శక్తి పురస్కారం
శ్రీమతి బి.వి. శివకుమారి గారు
అసిస్టెంట్ డైరెక్టర్, వ్యవసాయశాఖ, గుంటూరు
(రూ. 5,000/– నగదు, శాలువ, ప్రశంసాపత్రము, జ్ఞాపిక)
ప్రదాత : డా॥ జి. ఝాన్సీలక్ష్మి, గద్వాల్

2025 సంవత్సరానికి జాతీయస్థాయిలో వివిధ రంగాల్లో లబ్ధప్రతిష్ఠులైన
నవరత్నాలకు రూ. 1,000/– నగదు, ప్రశంసాపత్రం,
జ్ఞాపిక, శాలువతో ప్రతిభా పురస్కారాల ప్రదానం

ప్రక్రియ	పురస్కార గ్రహీత	ప్రదేశం
1. విద్య	డా॥ టి.జె. రాజేంద్రప్రసాద్	గుంటూరు
2. చరిత్ర-పరిశోధన	శ్రీ పంచుమర్తి సత్యనారాయణ	గుంటూరు
3. మీడియా	డా॥ ఓలేటి పార్వతీశం	హైదరాబాద్
4. గానం	శ్రీ తాతా బాలకామేశ్వరరావు	హైదరాబాద్
5. రంగస్థల నటులు (సుబ్బిశెట్టి ఫేమ్)	శ్రీ ఆలకుంట శ్రీనివాసరావు	అద్దంకి
6. పత్రికారంగం	శ్రీ బైసా దేవదాసు	హైదరాబాద్
7. వైద్యరంగం	ప్రొ॥ ఎమ్. ముత్తారావు	లాం, గుంటూరు
8. పర్యావరణం	ప్రొ॥ పి. బ్రహ్మజీరావు	గుంటూరు
9. సాహిత్యం (కథ)	శ్రీ వడలి రాధాకృష్ణ	చీరాల

ప్రతిభామూర్తులకు సత్కారం
1. శ్రీ పాత్తూరి సుబ్బారావు గారు, సంపాదకులు, సాహితీ కిరణం మాసపత్రిక, హైదరాబాద్
2. శ్రీమతి మన్నే అనూరాధ గారు, గుంటూరు. Sr. Manager (Retd.), Union Bank of India (Andhra Bank)
3. శ్రీ ఎమ్. శ్రీనివాసరావు గారు, గుంటూరు, Asst. General Manager (Retd.) Union Bank of India (Andhra Bank),
4. శ్రీ అమరనేని వెంకటేశ్వర్లు గారు, హైదరాబాద్ Circle Inspector (Retd.)
5. శ్రీ ఎమ్. వెంకట కిషోర్ గారు, కిషోర్ గ్రాఫిక్స్, విజయవాడ.
6. చి॥ పెద్ది అభినవ కార్తికేయ, 4th Class, National Public School, White Field, Bangalore

మతాలకు అతీతంగా ఒక్కటైన ప్రార్థనలు..

- ఆది శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష- ఆలయం, మసీదు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 13: (నేటినిజం ప్రతినిధి): : నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షిస్తూ వేములవాడలో మతాలకు అతీతంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. త

ొలుత శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మసీదులో ముస్లిం సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ.. ఆది శ్రీనివాస్‌కు కాలికి గాయం కావడం బాధాకరమని, ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు తిరిగి రావాలని ఆకాంక్షించారు. మతాలు వేరైనా ప్రార్థన ఒక్కటేనని, అన్ని ప్రార్థనా మందిరాల్లో ఆయన ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సందెల శశికుమార్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, చందుర్తి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆదిత్య రెడ్డి, అర్బన్ కోఆర్డినేటర్ కాసర్ల భాస్కర్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, అశోక్, జాన్, మధు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో బావుసాయిపేట..

- రూ.9 లక్షలతో సీసీ రోడ్డు- సీఆర్ఆర్ నిధులతో పనులు ప్రారంభించిన సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా



వేములవాడ, నవంబర్ 13: గ్రామాభివృద్ధిలో మరో అడుగు ముందుకు పడింది. ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా బావుసాయిపేటలో రూ.9 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో సీఆర్ఆర్ నిధులు మంజూరు కాగా, గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా పనులను ప్రారంభించారు. రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా పరంగా ఎంతో వెసులుబాటు కలగనుంది. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మారుపాక సునీత, దువ్వల అక్షయ్, ఆరే సుజాత, ఊరడి రమేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి రాధిక, నేరెళ్ల దేవయ్య, బొడ్డు దేవయ్య, జంగం సంజీవ్, దినాకర్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన గౌరీ గ్రామస్తులు

ఆదిలాబాద్, నవంబర్ 12: ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ సమక్షంలో జైనూర్ మండలం గౌరీ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జైనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రషీద్ ఆధ్వర్యంలో శనివారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి వారు హాజరై పార్టీలో చేరినట్లు రషీద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను డీసీసీ అధ్యక్షురాలి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. నూతనంగా పార్టీలో చేరిన వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నిరుద్యోగుల గొంతుకగా మండలిలో పోరాడుతా

ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వాలను నిలదీస్తా
ఖాళీ పోస్టుల భర్తీ, జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తా
సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటం
మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి

వరంగల్, నవంబర్ 13: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పోరాడిన తనకు ప్రజా సమస్యలపై పోరాటం కొత్త కాదని, నిరుద్యోగుల గొంతుకగా శాసనమండలిలో ప్రభుత్వాలను నిలదీస్తానని వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ రక్షణ సేనకు చెందిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన మేధావులు, న్యాయవాదులు, సింగరేణి అధికారులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులను కలిసి మద్దతు కోరారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేష్ నేత అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యువత ప్రాణాలకు తెగించి పోరాడితే.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అదే యువత ఉద్యోగాల కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో సాధిం చుకున్న తెలంగాణలో నిరుద్యో గులకు న్యాయం జరగకపోవడం పాలకుల వైఫల్యమని విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం, జాబ్ క్యాలెండర్ అమలులో నిర్లక్ష్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని అన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా నిరుద్యోగుల పరిస్థితి మారడం లేదని, హామీలు ఇచ్చే పాలకులు ఉద్యోగాల కల్పన విషయంలో మాత్రం విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల హక్కులు, వేతనాలు, ఆరోగ్య ప్రయోజనాల పరిరక్షణకు కూడా పోరాడుతానని స్పష్టం చేశారు.

2009లో తెలంగాణ ఉద్యమ సమయంలో 11 రోజులపాటు నిరాహార దీక్ష చేసి జైలు జీవితం కూడా గడిపానని గుర్తుచేశారు. తనకు రాజకీయ వారసత్వం, కోట్లాది రూపాయల ఆర్థిక బలం లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడే ధైర్యం ఉందన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే శాసనమండలిలో మౌనంగా ఉండకుండా నిరుద్యోగుల తరఫున ప్రభుత్వాలను ప్రశ్నించే ప్రతినిధిగా వ్యవహరిస్తానని తెలిపారు. మాటలతో కాకుండా పోరాటంతో తన నిబద్ధతను నిరూపిస్తానని, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్ ఇస్మాయిల్, రాష్ట్ర అధికార ప్రతినిధి సాజన్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రాజిరెడ్డి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్దిక్, జిల్లా యువజన అధ్యక్షుడు వినోద్ గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు విష్ణు, సందీప్, టౌన్ అధ్యక్షుడు గోవర్ధన్, మహిళా నాయకురాలు లలిత తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వరంగల్, నవంబర్ 13: మహబూబాబాద్ జిల్లా నర్సిం హులపేట మండలంలోని పెద్దనాగారం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా ధనలక్ష్మి, డీఈఓగా దీక్ష, ఎంఈఓగా సిరి చందన, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రావణి వ్యవహరించి అందరినీ ఆకట్టు కున్నారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. పట్టుదలతో కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకో వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సికిందర్, లచ్చు, నాగేష్, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, వేణు, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాలకు ఆధునిక భవనాలు నిర్మిస్తాం

సుల్తానాబాద్‌లో రూ.20 లక్షలతో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ
అవసరమైతే అదనంగా మరో రూ.5 నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తాం
పట్టణ అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తాం
రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు



వరంగల్, నవంబర్ 13: కుల సంఘాలకు ఆధునిక భవనాలతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రూ. 20 లక్షలతో నిర్మించనున్న యాదవ కమ్యూనిటీ హాల్‌కు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల ముందు యాదవ సోదరులకు ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. భవనంతోపాటు చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని చెప్పారు. అవసరమైతే కేటాయించిన రూ. 20 లక్షలకు అదనంగా మరో రూ.5 నుంచి రూ.10 లక్షలు సమకూర్చి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

సుల్తానాబాద్ నుంచి రైల్వే గేటు వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయిన అనంతరం పట్టణ కేంద్రం నుంచి యాదవ్ నగర్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని వివరించారు. యాదవ్ నగర్‌లో హెల్త్ సెంటర్‌ను ప్రారంభించామని, 8వ వార్డులోని మార్కండేయ కాలనీలోనూ హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని మూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మున్సిపాలిటీలోని అన్ని అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని విజయరమణారావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. సుల్తానాబాద్ మండలవ్యాప్తంగా శనివారం పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

వార్డుకు చేరుకున్న విప్‌కు స్థానిక కౌన్సిలర్ వరప్రదీప్‌తోపాటు యాదవ సంఘం సభ్యులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, వేగోళం అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లయ్య, రాకేష్, చింతల రాజు, ఓదెలు, కందునూరి కుమార్, అమిరిశెట్టి రాజలింగం, పల్లా సురేష్, న్యాతరి దేవేందర్, చిలుక రాజేశం, మున్సిపల్ కమిషనర్ టి.రవీష్, హౌసింగ్ ఏఈ నవ్య, యాదవ కులస్తులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దాబాలు, హోటళ్లలో పోలీసుల మెరుపు దాడులు

అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు- ఎస్పీ మహేష్ బి గీతే



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 13: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు గురువారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని దాబాలు, జాతీయ, ప్రధాన రహదారుల వెంబడి ఉన్న హోటళ్లలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.

ఈ సందర్భంగా వ్యాపార కార్యకలాపాలు, సదుపాయాలు, సంబంధిత శాఖల అనుమతులు, లైసెన్సులను పరిశీలించారు.

అనుమతులు లేకుండా పర్మిట్ రూములు నిర్వహించినా, అక్రమంగా మద్యం నిల్వ చేసినా, విక్రయించినా చర్యలు తప్పవని ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు. దాబాలు, హోటళ్లలో జూదం, పేకాట, నట్కా మట్కా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అక్రమాలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రధాన రహదారుల వెంట అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను గమనించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ఆకస్మిక తనిఖీలు మరింత విస్తృతం చేస్తామని ఎస్పీ తెలిపారు.

వలస కమలాదేవికి కళాకారుల ఘన నివాళి

సుభాష్ చంద్రబోస్ కుటుంబానికి ఉద్యమకారులు, సకల కళల జేఏసీ నేతల పరామర్శ



రాజన్న సిరిసిల్ల,నవంబర్ 13: (నేటినిజం ప్రతినిధి): ప్రముఖ సంఘ సేవకులు, సకల కళల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వలస సుభాష్ చంద్రబోస్ మాతృమూర్తి వలస కమలాదేవి మృతి పట్ల తెలంగాణ ఉద్యమకారులు, కళాకారుల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ల గ్రామంలో శనివారం సుభాష్ చంద్రబోస్ కుటుంబాన్ని పరామర్శించి కమలాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, హనుమకొండ జిల్లా సకల కళల జేఏసీ అధ్యక్షుడు సుద్దాల హనుమంతు, జాతీయ జానపద అవార్డు గ్రహీత మమ్మద్ అక్బర్ భాష, కరీంనగర్ జిల్లా చైర్మన్ ఎల్లయ్య జయశంకర్, భూపాలపల్లి జిల్లా నాయకుడు సమ్మయ్య, కరీంనగర్ జిల్లా నాయకురాలు లక్ష్మి, చంద్రశేఖర్, పూజిత, గాయత్రి, రవీందర్, శ్రీశైలం తదితర కళాకారులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

మహబూబ్‌నగర్ :మహబూబ్‌నగర్, నవంబర్ 12: ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మండలం నస్రుల్లాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.


ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తో పాటు ఆరుగురు ఉపాధ్యాయులుఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయు డు, ఆరుగురు ఉపాధ్యాయులకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

కృష్ణసాగర్‌లో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాలపై అవగాహన

ఖమ్మం, నవంబర్ 12: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల సంపూర్ణత ప్రచార కార్యక్రమంలో భాగంగా కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలో సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో ప్రజలకు వివిధ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించారు. డిసెంబర్ 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆర్థిక సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకింగ్ బీమా, పెన్షన్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అర్హత మేరకు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా మోహనరావు, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను ప్రారంభించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి



న్యూ ఢిల్లీ, నవంబర్ 13: కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కేంద్రీయ విద్యాలయ సంగఠన్ (ఐఐూ) మూడు ప్రధాన డిజిటల్ ఫ్లాగ్‌షిప్‌లను నవంబర్ 13న ప్రారంభించారు. వీటిలో ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర (ూఐ) విత్ ది సమీక్ష ఏఐ బాట్, ఐఐూ-సంవాద్ పేరెంట్ కనెక్ట్ యాప్, ఐఐూ ఆలుమ్ని కనెక్ట్ పోర్టల్ ఉన్నాయి. టెక్నాలజీ ఆధారిత, పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన దిశగా కేంద్రీయ విద్యాలయాలు తమ పాఠశాలల నెట్‌వర్క్‌లోని విద్యార్థుల హాజరు, విద్యా పనితీరు, మౌలిక సదుపాయాలను పర్యవేక్షించడానికి ఇవి ఉపయోగపడతాయి.

విద్యార్థుల అభ్యసన ఫలితాలను పర్యవేక్షించి లోపాలను గుర్తించడంతో పాటు సకాలంలో స్పందించడానికి, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకు, పూర్వ విద్యార్థుల అనుభవాలను వివరించి, మార్గదర్శకత్వం ఇచ్చేందుకు ఈ డిజిటల్ పోర్టల్‌లు ఉపయోగపడతాయని మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. విద్యావ్యవస్థను మరింత అనుసంధానంగా, ప్రతిస్పందించేది, ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేందుకు ప్రధాన ముందడుగుగా నిలుస్తాయి అని మంత్రి అన్నారు.

అన్ని తరగతులు, అన్ని ప్రాంతాలను కలుపుకొని ప్రతి కేంద్రీయ విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని మంత్రి పిలుపునిచ్చారు. నిరంతర అభ్యసన విధానాన్ని అవలంబించాలని, ఫలితాలను అంచనా వేయాలని, మెరుగుపరచాల్సిన అంశాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. టీచర్ల సామర్థ్యాన్ని, సమగ్ర శిక్షణ ఉపాధ్యాయ శిక్షణ సమాచారాన్ని పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. టీచర్ల శిక్షణ పనితీరు, గత శిక్షణ రికార్డులు, ఇంకా శిక్షణ అవసరాల వివరాలను ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో పొందుపరచాలని తెలిపారు.

ఏఐ ఇంటిగ్రేటెడ్ విద్యా సమీక్ష కేంద్ర ద్వారా విద్యార్థులు, టీచర్లు, ఇతర సిబ్బంది హాజరు, అకడమిక్ పనితీరు, పాఠశాల మౌలికసదుపాయాలు, అడ్మిషన్ల గురించి సమాచారం తెలుసుకుంటుంది. ఈ సమాచారాన్ని విశ్లేషించి లోపాలను గుర్తించి, తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తుంది. దీంతో సకాలంలో నిర్ణయాలు తీసుకోవడానికి వీలు కలుగుతుంది.

కేవీఎస్ సమ్‌వాద్ పేరెంట్ కనెక్ట్ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, సిలబస్ పురోగతి, అకడమిక్ ఫలితాలు, అభ్యసన వనరులు, డిజిటల్ ఐడీ కార్డుల వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తారు. దీనిద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలు చేరువ అవుతాయి. అలాగే వారు విద్యార్థులు, టీచర్ల దినచర్యలు తెలుసుకోవచ్చు. విద్యార్థుల బోనఫైడ్, అఇం సర్టిఫికెట్, సెలవులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.కేవీఎస్ ఆలుమ్ని పోర్టల్ పూర్వ విద్యార్థులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుంది. దీనివల్ల వారి విజయాలు, అనుభవాలను పంచుకోవడంతో పాటు మెంటార్‌షిప్, కెరీర్ గైడెన్స్ అందిస్తారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana. 'Editor: **BAISA DEVADAS.** RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.